E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 18-3 - 2024 పేజీలు : 12

Digital Edition








### సీతమ్మ మెడలో పుస్తె కట్టిన రామయ్య..

# భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం కమనీయం

భద్రాచలం, ఏప్రిల్ 17: భద్రాద్రిలో శ్రీరామనవమి (%ాతీఅతీఖుఝఖుఖుఎఱ%) శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం (%ాతీఱ రాఖుతీఖుఎబశ్రీఖు ఖుశ్రీఝఖుఎ%) కన్నుల పండువగా జరిగింది. మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తైంది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. వివరాలు 2లో



### ఈనెల 20న

## మెదక్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

%లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది. ఈ నేపథ్యంలో గులాబీ అధినేత కేసీఆర్ సొంత ఇలాఖాలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 20న ఆయన మెదక్ జిల్లాలో పర్యటించనున్నారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. వివరాలు 2లో




### బీజేపీ 12 సీట్లు గెలిస్తే రేవంత్ సీఎం కుర్చీని ఆ దేవుడు కూడా కాపాడలేరు

నిజామాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సీఎం కుర్చీని కాపాడుకోలేరని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. కనీసం 12 సీట్లు అయినా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని వివరించారు. 2లో



# బీజేపీ 150 సీట్లు మించి గెలువలేదు: రాహుల్ గాంధీ

**-ఆ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుంది..**

**మొన్న 180 సీట్లు అన్న కమలనాధులు**

**ఇప్పుడు 150 మీద ఊగిసలాడుతున్నారు**

**కూటమి బలం పెరుగుతున్నది..**

**అవినీతికి ఛాంపియన్ మోడీ..**

**బాండ్ల కుంభకోణం ప్రధాని సృష్టే**

లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఘజియాబాద్ లో ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ%శా% అసలు సమస్యలపై ప్రధాని మాట్లాడరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వివరాలు 2లో

## నా ఫోన్‌ని ట్యాప్ చేశారు : తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై

### కేసీఆర్ సర్కారు పనే

### మాజీ గవర్నర్ తమిళిసై ఆరోపణ

తెలంగాణలో తాను గవర్నర్‌గా పనిచేసే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్‌ని ట్యాప్ చేశారని మాజీ గవర్నర్ తమిళిసై ఆరోపించారు. చెన్నైలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై 2022లో తాను స్పందించినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందన్నారు. తాను చేసిన ట్యాపింగ్ ఫిర్యాదును రాజకీయాలు చేస్తున్నాన్నట్లు భావించి తోసిపుచ్చారని చెప్పారు. గతంలో తాను చెప్పిందే ఇప్పుడు నిజమవుతుందని అన్నారు.



# కమ్యూనిస్టుల ఖిల్లా.. నల్లగొండ



**- తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచి ఉమ్మడి జిల్లా**
**- భువనగిరి ఖిల్లాలో పాగా కోసం సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం**
**- పూర్వవైభవం కోసం అగ్ర నేతల యత్నం**
**- నేడు నామినేషన్ వేయనున్న యంపీ అభ్యర్థి జహంగీర్**
**- హాజరు కానున్న పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**
**- సభను విజయవంతం చేయండి: రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**
**- సూర్యాపేట**

దేశంలోనే ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాటానికి ఆయువు పట్టుగా నిలిచిన ప్రాంతం నల్లగొండ జిల్లా. 1952 నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుల ఖిల్లాగా ఉండేది. వామ పక్షాలు గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి చాలా కాలం పాటు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాయి. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గాలు కమ్యూనిస్టులకు కంచుకోటలా ఉండేవి. నల్లగొండ, మిర్యాలగూడ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి, సీపీఐ(ఎం), సీపీఐ లు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించాయి. నల్లగొండ నుంచి పీడీఎఫ్ తరపున రావి నారాయణ రెడ్డి, డి.వెంకటేశ్వర్‌రావు, సీపీఐ నుంచి రావి నారాయణరెడ్డి (1962), బి.ధర్మభిక్షం (1991,1996), సురవరం సుధాకర్‌రెడ్డి (1996,1998)లో విజయం సాధించారు. మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) తరపు లక్ష్మీదాస్(1962), భీంరెడ్డి నర్సింహారెడ్డి (1971,1984,1998) గెలుపొందారు. అనంతరం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మిర్యాలగూడ స్థానంలో భువనగిరి 2009లో ఏర్పాటైంది. పునర్విభజన అనంతరం తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో భువనగిరి నుంచి సీపీఐ(ఎం) తరఫున నోముల నర్సింహయ్య, 2019 లో చెరుపల్లి సీతారాములు పోటీ చేసిన విషయం తెల్సిందే. 2019లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ తరఫున గోదా శ్రీరాములు బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకనాడు కమ్యూనిస్టు ఉద్దండులు అసెంబ్లీకి ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహించేవారు. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వామపక్షాల బలం తగ్గుతూ వచ్చింది. కాగా మునుగోడు లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో అప్పటి బీఆర్ యస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపులో కీలకంగా మారిన విషయం తెల్సిందే. ఈ ఎన్నికలతో తిరిగి కమ్యూనిస్టు పార్టీలు అటు రాష్ట్రంలోను%ా%.ఇటు జిల్లాలోనూ తమ ఉనికిని చాటుకున్నాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్?తో జత కట్టిన వామపక్షాలు, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చెరో దారిపట్టాయి. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే సీపీఐ.. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్?తో జత కట్టింది. తమకు ఓటు బ్యాంకు ఉన్న సీటు భువనగిరి, నల్లగొండ స్థానాల్లో ఒకటైన కేటాయించాలని సీపీఐ కోరింది. అయితే సీట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ నుంచి ఎలాంటి సానుకూల సంకేతాలు అందకపోవడంతో ఇండియా కూటమి పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని సీపీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**ఒంటరి పోరుకు సిద్ధమైన సీపీఐ(ఎం):**

అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరు సాగించిన సీపీఐ(ఎం)..భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఒంటరి పోరుకు "సై" అంటోంది. మరోసారి పోరుగడ్డపై ఎర్రజెండాను ఎగురవేయాలన్న ఉత్సాహంతో ఒంటరి పోరు చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా భువనగిరి నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జహంగీర్‌ను బరిలోకి దింపింది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సీపీఐ(ఎం) కు చెప్పుకోదగిన బలం ఉంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని పలు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గతంలో ఒంటరిగా, టీడీపీతో పొత్తులో ఎమ్మెల్యేలుగా గెలిచారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఇబ్రహీంపట్నం, తుంగతుర్తి, జనగామ, నకిరేకల్ నుంచి సీపీఐ(ఎం) చట్టసభలకు ప్రాతినిధ్యం వహించింది. భువనగిరి, ఆలేరులో గతంలో పీడీఎఫ్ ఎమ్మెల్యేలు గెలిచారు. ఈ నేపథ్యంలో పోరాటాల గడ్డ నుంచి ఎండీ.జహంగీర్‌ను బరిలోకి దింపింది. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ(ఎం) కాంగ్రెస్?కు మద్దతు ఇస్తోంది. అయితే రాష్ట్రంలో తాను పోటీ చేస్తున్న భువనగిరి మినహా మిగిలిన 16 నియోజకవర్గాల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై కేంద్ర కమిటీ కసరత్తు చేస్తోంది. భువనగిరిలో మాత్రం పోరు తప్పదని నేతలు చెబుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్ తోనే తమ పార్టీకి ప్రధాన పోటీ అని నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే భువనగిరి స్థానం నుంచి తమకు మద్దతు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం సీపీఐని కోరుతోంది. ప్రగతిశీల వామ భావజాలం కలిగిన నేతలు.. భావ సారూప్యం కలిగిన సీపీఐ(ఎం)కు మద్దతు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

**ఉద్యమాల గడ్డ భువనగిరిపైనే గురి..**

పోరాటాల పురిటి గడ్డలో ఎర్ర జెండాను రెపరెపలాడించిన సీపీఐ(ఎం).. పోరాట స్ఫూర్తితో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పాగా కోసం పోరాడుతోంది. ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును బలోపేతం చేసుకునేందుకు సీపీఐ(ఎం) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులను ఇన్‌చార్జీలుగా నియమించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సీనియర్ నేతలను కన్వీనర్, కో కన్వీనర్‌లుగా ప్రకటించింది.

**నియోజకవర్గాలకు ఇన్‌చార్జీల నియమాకం..**

పార్టీ నేతలు అందరిని ఇన్చార్జిలుగా నియమిస్తూ ప్రచారాన్ని మొదలు పెట్టింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు చెరువపల్లి సీతారాములును పార్టీ నియమించింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించింది. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పాలడుగు భాస్కర్, ఆలేరు నియోజకర్గానికి టి.సాగర్, నకిరేకల్‌కు జి.నాగయ్య, తుంగుతుర్తికి మల్లు లక్ష్మి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి జాన్‌వేస్లీ, జనగామ నియోజకవర్గానికి ఎండి.అబ్బాస్, మునుగోడు నియోజకవర్గానికి జూలకంటి రంగారెడ్డి లను నియమించింది. వీరంతా లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ, గతంలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించిన వారిని కలుస్తూ, పార్టీ బలోపేతంతోపాటు అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి అన్ని నియోజకవర్గాల్లో అంతర్గతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలపై సమావేశాలు పూర్తయ్యాయి.

**నేడు నామినేషన్ దాఖలు.. భారీ రోడ్ షో..**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ గురువారం భువనగిరిలో నామినేషన్ వేయనున్నారు. భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి జగదేపూర్ చౌరస్తా వద్ద వరకు భారీ ర్యాలీ నిర్వహి%శీ%చ నున్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్. వీరయ్యతో పాటూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, కేంద్ర, రాష్ట్ర నాయకులు, నల్లగొండ సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి పలువురు హాజరవుతున్నారు.

**నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

నామినేషన్ దాఖలు కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలన్నారు. ఎండలు తీవ్రత వల్ల ఉదయం 10 గంటల వరకే కార్యకర్తలు, డప్పు కళాకారులు చేరుకోవాలని అన్నారు. భువనగిరిలో సీపీఐ (ఎం) పోటీ చేయడాన్ని స్వాగతిస్తూ కవులు, కళాకారులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ వాదులతో పాటు కార్మికులు మద్దతు పలుకుతున్నారని ఆయన తెలిపారు. భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన అనంతరం కేంద్ర పార్టీ నేతలతో బహిరంగ సభ జరుగుతుందని జూలకంటి రంగారెడ్డి తెలిపారు.

## బీజేపీ 150 సీట్లు మించి గెలువలేదు: రాహుల్ గాంధీ

ఆ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుంది..
మొన్న 180 సీట్లు అన్న కమలనాథులు
ఇప్పుడు 150 మీద ఊగిసలాడుతున్నారు
కూటమి బలం పెరుగుతున్నది..
అవినీతికి ఛాంపియన్ మోడీ..
బాండ్ల కుంభకోణం ప్రధాని సృష్టే

లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఘజియాబాద్ లో ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ%ా% అసలు సమస్యలపై ప్రధాని మాట్లాడరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేనని, 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180సీట్లు గెలుస్తుందని అనుకున్నానని, అయితే బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుందని రిపోర్ట్ లు వచ్చాయన్నారు%ా% బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుందనే అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని అంటూ ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మంచి ఫలితాలు సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు..

**కార్పొరేట్ల కోసమే మోడీ**

%గత పదేళ్లలో ప్రధాని మోడీ నోట్ల రద్దు చేశారన్నారు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పుడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారని మండి పడ్డారు. యువతకు ఉపాధి కోసం తాము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశామన్నారు రాహుల్. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసిన వారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పిస్తామని భరోసా ఇచ్చారు.. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పిస్తామన్నారు.. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని తెలిపారు.

**ప్రధాని మోడీ అవినీతికి ఛాంపీయన్**

%ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడి పథకమని అన్నారు రాహుల్. అదేవిధంగా అవినీతిలో ప్రధాని మోడీ ఒక ఛాంపీయన్ అని మండిపడ్డారు. ప్రధాని స్క్రిప్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలో మాట్లాడారని ఎద్దేవా చేశారు. 'కొన్ని రోజుల కిత్రం ఓ ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ మాట్లాడుతూ%ా% అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎ?న్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు' అని నిలదీశారు.

**రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారు..**

'ఈ ఎన్నికలు భావజాలానికి సంబంధించిన ఎన్నికలు. ఒకవైపు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తుండగా, మరోవైపు భారత కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ గాంధీ వివరించారు.. ఎన్నికల్లో 2-3 పెద్ద సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం అతిపెద్దది.. ద్రవ్యోల్బణం రెండవది, కానీ బీజేపీ దృష్టిని మళ్లించడంలో బిజీగా ఉంది. సమస్యలపై ప్రధాని కానీ, బీజేపీ కానీ మాట్లాడడం లేదన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, 'ఇది బీజేపీ వ్యక్తి నుంచి వచ్చిన ప్రశ్న, చాలా బాగుంది.. నేను ఏ ఆదేశాన్ని ఇచ్చినా పాటిస్తాను' అని అన్నారు. మా పార్టీలో ఈ (అభ్యర్థుల ఎంపిక) నిర్ణయాలన్నీ సీఈసీ తీసుకుంటాయని అన్నారు.

## బీజేపీ 12 సీట్లు గెలిస్తే రేవంత్ సీఎం కుర్చీని ఆ దేవుడు కూడా కాపాడలేరు




నిజామాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ (%ాతీజఅఅం%) మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సీఎం కుర్చీని కాపాడుకోలేరని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. కనీసం 12 సీట్లు అయినా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని వివరించారు.

భ్యర్థుల నామినేషన్లపై తెలంగాణ బీజేపీ నయా ప్లాన్.. తరలిరానున్న నేషనల్ లీడర్స్

12 సీట్లు సాధిస్తే కీలక పరిణామాలు

బీజేపీ 12 సీట్లు సాధించడం పక్కా అంటున్నారు అర్వింద్. అలా జరిగితే రేవంత్ సీఎం కుర్చీని సాక్షాత్ ఆ శ్రీరాముడు కూడా కాపాడలేరని స్పష్టం చేశారు. కుర్చీ మారడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు..? ఆగస్ట్ వరకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారా..? అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర అందరికీ తెలుసు అని గుర్తుచేశారు. జాప్యం చేయకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు.. కేసీఆర్‌కు కోమటిరెడ్డి హెచ్చరిక

400కి పైగా సీట్లు

నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ధర్మపురి అర్వింద్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ, యూసీసీ ఎందుకో ప్రజలకు వివరిస్తున్నామని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సీట్లు పెరుగుతాయని అర్వింద్ ఆశాభావం వ్యక్తం చేశారు. 400కు పైగా సీట్లు గెలిచి మూడోసారి మోదీ ప్రధాని పదవీ చేపడుతారని విశ్వసించారు.

## సీతమ్మ మెడలో పుస్తె కట్టిన రామయ్య.. భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం కమనీయం

భద్రాచలం, ఏప్రిల్ 17: భద్రాద్రిలో శ్రీరామనవమి (%ాతీఅతీఝఝఖఝఎఅ%) శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం (%ాతీఅ రాఝతీఝఎబశ్రీఝ ఝశ్రీఝఖఝఎ%) కన్నుల పండువగా జరిగింది. మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తైంది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు.

అయోధ్య రాముడి నుదట సూర్య తిలకం.. వీక్షించేందుకు తరలివస్తున్న భక్తులు
రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షిస్తూ...

తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరామనామస్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు.

సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపంలో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా.. కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళలాడుతోంది. రేపు(గురువారం) శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది.

## శోభాయాత్రకునో పర్మిషన్ రాజాసింగ్ కు పోలీసులు షాక్



హైదరాబాద్: బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు హైదరాబాద్ పోలీసులు షాకిచ్చారు. శ్రీరామనవమి సందర్భంగా ఆకాష్ పురి హనుమాన్ టెంపుల్ నుంచి హనుమాన్ వ్యయామశాల వరకు రాజాసింగ్ నిర్వహించనున్న శోభాయాత్రకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో అనుమతి ఇవ్వలేదు. కాగా, ప్రతీ ఏడాది ఆకాష్ పురి టెంపుల్ నుంచి రాజాసింగ్ ఈ శోభాయాత్ర నిర్వహిస్తూ వస్తున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ క్రమంలో పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ.. హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

**లా అండ్ అర్డర్ సమస్యలుంటాయన్న పోలీసులు..**

ఈ మార్గాల్లో వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో వారు సూచించిన మార్గాల్లోనే శోభాయాత్ర నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శోభాయాత్రకు అనుమతివ్వకపోవడంతో పోలీసులపై రాజసింగ్ ఫైరయ్యారు. అనుమతి లేకున్నా కచ్చితంగా శోభాయాత్ర నిర్వహిస్తామని అన్నారు. భారీ సంఖ్యలో రామభక్తులు శోభాయాత్రలో పాల్గొంటారని.. ఏవైనా అనుకోని ఘటనలు జరిగితే పోలీసులే బాధ్యత వహించాలని రాజాసింగ్ అన్నారు.

## ఈనెల 20న మెదక్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

%లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది. ఈ నేపథ్యంలో గులాబీ అధినేత కేసీఆర్ సొంత ఇలాఖాలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 20న ఆయన మెదక్ జిల్లాలో పర్యటించనున్నారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమం కోసం రేవంత్ ఆ పట్టణానికి రానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న ఆ రోజున రాంపూర్ చౌరస్తా నుంచి కలెక్టర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనుండగా.. ఆ ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. రాష్ట్రానికి సీఎం అయిన తర్వాత రేవంత్ మెదక్?కు రావడం ఇదే తొలిసారి. దీంతో స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ కేరళకు వెళ్లారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి బయల్దేరి కేరళ చేరుకున్నారు. ఈరోజు, రేపు అక్కడ లోక్?సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తిరిగి రేపు రాత్రి హైదరాబాద్ చేరుకుంటారు. ఈనెల 18వ తేదీన మహబూబ్నగర్, మహబూబాబాద్ సభల్లో పాల్గొంటారు. ఆ తర్వాత రోజు 20న మెదక్ జిల్లాలో పర్యటిస్తారు.

## రాజన్న సన్నిధిలో సీతారాముల కల్యాణం



వేములవాడ : శ్రీ రామనవమి సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదర్శమూర్తులైన శ్రీ సీతారాముల కళ్యాణం కనులారా చూసిన భక్తజనం పులకరించిపోయారు. అలవైకుంఠం ఇలకు దిగివచిందన్నట్లుగా శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. అందంగా అలంకరించబడ్డ కళ్యాణ వేదికలో వేద పండితుల మంత్రోత్చరణాలు, మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వానాలతో కళ్యాణం వైభవంగా జరిగింది. పెళ్లి వేదికపై పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో శ్రీ సీత రామచంద్రమూర్తి భక్తులకు దర్శన మిచ్చారు.

విశ్వక్సేన పూజతో మొదలై ఆగమ శాస్త్ర ప్రకారంసంప్రదాయ పద్ధతిలో ఆద్యంతం సాగిన కల్యాణ తంతును భక్తులు తన్మయత్వంతో చూసి తరించారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన కళ్యాణం అభిజిత్ లగ్నంలో నిర్వహించారు. హరిహర క్షేత్రమైన రాజన్న ఆలయంలో అశేష శివపార్వతులు గంటా గదాశూలాన్ని జయ జయ ధ్వానాలు చేసుకుంటూ ఊపుతుంటే ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.%రాజన్న ఆలయం తరుపున ఈఓ కృష్ణప్రసాద్, మున్సిపల్ శాఖ తరపున కమిషనర్ అన్వేష్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన హిజ్రాలు ఒకరికి ఒకరు తాళి కట్టుకుని తలంబ్రాలు పోసుకున్నారు. కళ్యాణాన్ని దాదాపు లక్షన్నరకు పైగా భక్తులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రామయ్య సీతమ్మ కళ్యాణం కమనీయం



**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్త జనం**
ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట పుణ్యక్షేత్రానికి అనుబంధ ఆలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ రామయ్య కళ్యాణంను మేళ తాళాలు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా వేద పండితులు ఘనంగా నిర్వహించారు.

అనంతరం ఉదయం 11 గంటలకు ఉత్సవ మూర్తులను పల్లకి సేవపై మేళ తాళాలతో,సన్నాయి వాయిద్యాల నడుమ భక్తజన సందోహంతో కళ్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు.ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల సమయానికి అభిజిత్ లగ్నమందు సీతారాముల శిరస్సుపై జిలకర బెల్లం మిశ్రమాన్ని పెట్టి, కళ్యాణ తంతును ప్రారంభించి, మాంగల్య ధారణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ మండపం ప్రాంగణమంతా జైశ్రీరాం జైశ్రీరాం నినాదంతో మార్మోగిపోయింది. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

## రఘు థియేటర్ రోడ్డులో ఘనంగా శ్రీసీతారామ స్వామి కళ్యాణ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రఘు థియేటర్ రోడ్డులో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.కంకణాధారణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కళ్యాణం కదురమణీయంగా సాగింది.

అనంతరం పానకం వడపప్పు తో పాటు పులిహోర వితరణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో గాదంశెట్టి కిషోర్. దల్లి సత్యనారాయణరెడ్డి. గోరంట్ల వెంకటేశ్వరరావు. గోరంట్ల శ్రీను. మెకానిక్ మహేంద్ర. కవ్వాల రాము. టీవీ లక్ష్మణ్. వలబోజు సుదర్శన చారి. ఫోటోగ్రాఫర్ ప్రతాప్. లచ్చి బాబు. సాయి. అఖిల్ రెడ్డి. చిన్నారి. సర్వేశ్వరరావు. బిజెపి సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయం గుడిలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కొండూరి వెంకటి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జువ్వాడి కృష్ణారావుకు ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదం, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మ్యకల నర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్ ,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తడ్కల్ గ్రామంలో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్



సంగారెడ్డి జిల్లా నూతన తడ్కల్ మండల పరిధిలో రాముని పాదము దగ్గర శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక హనుమాన్ దేవాలయం నుండి రాముని ప్రతిమను శోబా యాత్రగా భక్తులు వర్కారి సంప్రదాయ పద్దతిలో బజనలు చేస్తూ రాముని పాదము దగ్గరికి వెళ్ళి రామ నవమి నిర్వహించారు , అనంతరం భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు ,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు , యువజన సంఘాల నాయకులు, యూత్ సభ్యులు ,గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా సీత రాముల వారి కళ్యాణం



ప్రజా గొంతుక ప్రతినిధి/ సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండలో ఖిల్లా బజార్ శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో సీత రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, పూజారి అంజి ఆధ్వర్యంలో, హనుమాన్ గుడి వద్ద నిర్వహించిన కళ్యాణంలో

కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ సీతారాముల కళ్యాణానికి పాల్గొన్నారు దేవాలయ కమిటీ సభ్యులు సిరం దాసు వెంకటేశ్వర్లు ముసిని రమేష్ అప్పం అజయ్ పులిజాల వెంకటేశ్వర్లు రాపోలు కృష్ణ ఇడం రవి గుండు కృష్ణ నామని అనిల్ పున్న అశోక్ పున్న జగదీశ్వర్ ఉమా పాల్గొని సీతారాముల వారి కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.



శ్రీరామ నవమి రోజున రామ నామస్మరణ చేయడం వల్ల అనేక రెట్లు పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీ రామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. రామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామ నామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు చెబుతారు అని అన్నారు సీతారాముల కళ్యాణం తర్వాత భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా శ్రీ సీతారామల కళ్యాణ మహోత్సవం

**ఊరురా సీతారాముల కళ్యాణం**
**తిలకించిన భక్తులు**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 17

చైత్ర శుద్ధ నవమి గురువారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల 25 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున మంథని పట్టణంలోని గోదావరి నది తీరమున గల శ్రీ సీతారామల ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు శాస్రోత్తంగా జరిపించారు. ఈ కళ్యాణాన్ని ఆలయ కమిటీ నిర్వాహకుడు గట్టు రాము వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. అనాదిగా పట్టణంలోని బహగం లింగన్న జ్యోతి ల స్వగృహంలో కొల్లారపు వెంకట్రాం ఈ కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అలాగే మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ కళ్యాణ మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. అనాదిగా పట్టణంలోని దహగం లింగన్న అదే విధంగా మంథని మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో, కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఎక్లాస్పూర్, మైదుపల్లి, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్, సూరయ్య



పల్లె తదితరు గ్రామాల్లోని ఆలలయాల్లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సీతారాముల అక్షింతలతో దీవెనలు అందుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# కమనీయం పర్ణశాల రామయ్య కళ్యాణం





**-తిలకించి పరవశించిన భక్త జనం**
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనుబంధ ఆలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పర్ణశాలలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని పర్ణశాల రామయ్య కళ్యాణంను మేళ తాళాలు వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా వేద పండితులు ఘనంగా నిర్వహించారు.ముందుగా గర్భాలయంలోని ధ్రువమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు,ఉత్సవ మూర్తులకు తిరుమంజనం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఉదయం 8 గంటలకు గర్భాలయంలోని గల మూలవర్లు అయినా సీతారాములకు కళ్యాణం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఉత్సవ మూర్తులను పల్లకి సేవపై మేళ తాళాలతో,సన్నాయి వాయిద్యాల నడుమ భక్తజన సందోహంతో కళ్యాణ మండపం వద్దకు తోడ్కొని వచ్చారు.ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల సమయానికి అభిజిత్ లగ్నమందు సీతారాముల శిరస్సుపై జిలకర బెల్లం మిశ్రమాన్ని పెట్టి, కళ్యాణ తంతును ప్రారంభించి, మాంగల్య ధారణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ మండపం ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదంతో మార్మోగిపోయింది. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్,ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్,ఎంపీడీవో ఈదయ్య,తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీఓ ముత్యాలరావు,సిఐ అశోక్,ఎస్సైలు కేశవ్,గణేష్, పర్ణశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక రెడ్డి,మిషన్ భగీరథ ఎఈ రాము,ఇరిగేషన్ డిఈ నాగేశ్వరరావు,ఏఈ రాజు సుహాస్,విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యుడు,పొడిచేటి రామభద్ర ఆచార్యులు,

భరద్వాజ చార్యులు,పొడిచేటి సీతారామ ఆచార్యులు,నరసింహ చార్యులు,వేద పండితులు రవికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో నూతన బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవము

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంకర్ పల్లి మండలం లో ని కొత్తపల్లి గ్రామంలో నూతన బొడ్రాయి (నాభిశీల)నవగ్రహాలు పార్వతీదేవి, నంది ,విష్ణుమూర్తి నాగదేవతవిగ్రహ ప్రతిష్టపన మహోత్సవములు :శుక్రవారం తేది 19ఏప్రిల్ 2024 నుండి ఆదివారం 21ఏప్రిల్ 2024 వరకు గ్రామములో జరుగు కార్యక్రమాలు

శుక్రవారం తేది 19ఏప్రిల్ 2024 ఉదయం 10:30 బొడ్రాయి ప్రతిష్ట సాయంత్రం 4: 00 గంటలకు జాలాదివాసం ఊరేగింపు హారతి మంత్రపుష్పం,సాయంత్రం 6:00 గంటలకు గణపతి పూజ , పుణ్యాహవచనం ఋత్విక్ వరణం తదుపరి హరినామా సంకీర్తన కార్యక్రమము జరుపబడును

శనివారం తేది 20ఏప్రిల్ 2024 ఉదయం 8:00 గంటలకు ఆవాహిత దేవతాల హెూమాలు, నవగ్రహాలు , దుర్గాసుక్త సహిత, శాంతి హెూమాలు ,సాయంత్రం 6:00 గంటలకు దాన్యదివాసం , పుష్పదివాసం, హారతి మంత్రాపుష్పం, తదుపరి భజన సంకీర్తన కార్యక్రము

ఆదివారం తేది 21ఏప్రిల్ 2024 ఉదయం 10:37 నిముషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్ట , తదుపరి అలంకారం నైవేద్యం , హారతి .ఉదయం11:30 నిముషాలు పూర్ణహుతి, తదుపరి అన్నదానం జరుగును

కావున భక్తులేల్లరు ఇట్టి మహోత్సవ కార్యక్రమములో పాల్గొని , స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి , కార్యామమును దిగ్విజయం పరిచి స్వామి వారి కృపకు పాత్రులు మనవి.

గ్రామస్తులందరు కలకాలం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమం జరిపించడం జరుగుతుంది అని గ్రామస్తులు తెలియచేసారు..

ముఖ్యఅతిధులు :-రామ కృష్ణ పరబ్రహ్మస్వామి (సిద్దయ్య మఠం )

వీరభద్రస్వామి (బ్రహ్మం మఠం )

వెంకటాదసులం (ఉమ్మెంతల)

పి నాగభూషం (శంకరపల్లి )

అన్నమరాజు భాస్కర్ పంతులు( ఎల్వర్తి )

అన్నదానం కార్యక్రము జరుగును .ఆహ్వానించువారు :- కొత్తపల్లి గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు.



# మంచిర్యాల జిల్లాలో ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం





ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా బుధవారం సీతారామ కళ్యాణము పురస్కరించు కుని జిల్లాలోని రామాలయం అన్ని రామనామ స్మృతులతో భక్తులతో మార్మోగింది ఉదయం 10 గంటల నుండి ఆలయాలకి కళ్యాణాన్ని కనులారా చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ కళ్యాణం ఆలరించినారు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి వారి సతీమణి రామకృష్ణాపూర్ మందమరి ఆలయాల్లో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలతో అమ్మవారికి సమర్పించినారు మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాత మంచిర్యాల నస్పూర్ ఆలయాల్లో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించినారు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి శ్రీ కోదండ రామాలయంలో ధర్మారావుపేటలో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేసినా రు పెద్దపల్లి పార్లమెంటు టిఆర్ఎస్.ఎంపీ అభ్యర్థి కొప్పులేశ్వర్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బెల్లంపల్లిలో ముత్యాల తలంబ్రాలు అందజేసినారు అలాగే మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పాత మంచిర్యాల ఆలయాల్లో ముత్యాల తలంబ్రాలు అందజేసినారు బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ దర్శించుకుని ముత్యాల తలంబ్రాలు సమర్పించినారు ఆలయాల్లో ఎండ వేడి నుండి కాపాడడానికి భక్తులకి సౌకర్యార్థం షామియానాలు కూలర్స్ ఏర్పాటు చేసినారు అన్ని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చల్లటి మినరల్ వాటర్ కల్పించినారు జిల్లా పోలీస్ యంత్రాంగం ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేసినారు

## మానవత్వం పరిమళించినవేళ..




### మృతురాలి కుటుంబానికి కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరతన్న ఆర్థిక సహాయం...

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన సైదుపల్లి లక్ష్మి వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తమ అనుచరుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి మృతురాలి ఇంటికి స్వయంగా వెళ్లి తమ అనుచరులతో కలిసి అంత్యక్రియల నిమిత్తం 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, శ్రీనివాస్,వెంకటేష్,ఎల్లయ్య,రాకొండ రాములు,వెంకటయ్య,నర్సిములు,వెంకటయ్య,కృష్ణయ్య,రమేష్,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## దొడ్డి తాతారావు బాధిత కుటుంబానికి నిత్యవసరుకులు వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

లింగాపురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన మేడబత్తిని చిన్న నరసింహారావు కుటుంబానికి 4000/రూపాయల నిత్యవసర సరుకులు అందించిన చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు బియ్యం. బట్టలు. కూరగాయలు. వంట గిన్నెల. అందజేశారు. ఇలా జరగటం చాలా బాధాకరంగా ఉంది తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలి అన్నారు ఇంకా స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి వీళ్ళకి సహాయం చేయాలని కోరారు . అలాగే ఈ ఎండకాలం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చర్ల మండలానికి ఒక ఫైర్ స్టేషన్ ఉంటే ఇలా జరగకుండా చూడొచ్చు అని చెప్పారు . ఈ యొక్క కార్యక్రమంలో లింగాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంబతిని రాము. రావుల కిషోర్. అంబోజి సతీష్. తడికల చంద్రశేఖర్ .తడికల వెంకటేశ్వర్లు .తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అచ్చంపేట మండలంలోని రంగాపూర్,దర్గాతాండ గ్రామాలలోని రామాలయం స్థలంలో గ్రామ యువకులు శ్రీను,రాజు,అనిల్,రమేష్, నాగేష్,తిరుపతయ్య, శంకర్, పండు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వర దేవస్థాన ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి రాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఐదు వందల సంవత్సరాల తర్వాత అయోధ్యలో రాముడు కొలువు తీరిన చరిత్ర తెలుసుకున్న గ్రామ యువకులు గ్రామంలో మొదటి సారిగా కళ్యాణ మహోత్సవాని నిర్వహించారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై రాముల వారి కళ్యాణాని తిలకించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లు లోక్య నాయక్, లచ్చు నాయక్, ఇదమయ్య, భీముడు, తులసిరాం, నిఖిల్, దామోదర్,దశరథం,సురేష్, కృష్ణ, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ ఎంపిపి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయతీలో ఏక శిలపై వెలిసిన, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మర్రిగూడ మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ రూ 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. గతంలో మర్రిగూడకు ఎంపిపిగా విధులు నిర్వహించిన రాజు గౌడ్, ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ, భగవంతుడి దయతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని, దైవ ప్రార్థనతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శిరసవాడ బిక్షం, ఉపాధ్యక్షులు మల్గిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజు గౌడ్, కోశాధికారి ఎడ్ల కాశయ్య, కార్యవర్గ సభ్యులు మామిడి సత్యనారి, పెద్దలు సత్తయ్య, రమేష్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది. దేవాలయ కమిటీ వారిచే మరియు దాతల సహకారంతో చాలా గొప్పగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణం వేదపండితులు శ్రీనివాస శర్మ వారి బృందంచే కళ్యాణం చేశారు. ఈ కార్యక్రమానికి ధర్మకర్తలు వరకాంతం రామకృష్ణారెడ్డి దంపతులు,వరకాంతం సురేందర్ రెడ్డిదంపతులు వరకాంతంరంగారెడ్డి దంపతులు,వరకాంతంరామ్ శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త మరియు దేవాలయ కమిటీ వారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా కళ్యాణ మంటపం దాతలు బూడిదయుగేందర్ రెడ్డి,బూడిదదేవేందర్ రెడ్డి,బూడిదనరేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికిహాజరైనారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్దలు మరియు వివద గ్రామాల ప్రజలు పాల్గొనీ స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సురుగు రాజమ్మ,అదిమహావిష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్కాపురం నరసింహా, పన్నాల రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వరకాంతం రంగారెడ్డి, కొండహారిక సురుగు శ్రీను,జక్కయాదిరెడ్డి,శిలివేరురమేశ్, అత్తపురంవెంకట్ రెడ్డి,బొమ్మరాములు,జంగం శ్రీనివాస్ రెడ్డి, డబ్బీకార్ జ్ఞానేశ్వర్,కోయిగూరబాబు,పున్నయాదగిరి, బొమ్మ మైసయ్య ఉపేంద్రా చారి,బొమ్మ తిరుమల్, పులిగిల్ల శ్రీనివాస్, బోడిగెమల్లేశ్,పందులనాగేష్, చిమకండ్లసాయి,అదిమూలం శ్రీను,పులిగిల్లలక్ష్మణ్ చారి, గ్రామ పెద్దలు, ప్రజలు భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## వేం గారికి ఘన స్వాగతం



ప్రజా గొంతుక/ మహబూబాబాద్/ ఏప్రిల్/17

??తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు గా ఎన్నికైన లిమానుకోట ముద్దుబిడ్డ శ్రీ వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చేసిన సందర్భంగా నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద పూలమాలతో ఘన స్వాగతం పలికిన లికేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బాణోత్ వెంకన్న, తరాల సుధాకర్, బాధవత్ సుమన్, భానోత్ అరుణ్, తోట అఖిల్, పనీ, సతీశ్, తదితరులు పాల్గొన్నారు...

## సూరారం కాలనీ శ్రీ వాసుదేవ ఆశ్రమంలో ఘనంగా శ్రీసీతారామ కళ్యాణ వేడుకలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

సూరారం కాలనీలోని రెండవ ఓం జెండా సమీపంలోని శ్రీ వాసుదేవాశ్రమంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.

ఆలయ పూజారి సింహాచలం గీత శ్రీధరాచార్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదపండితులు చక్రదారి శ్రీరామశర్మ , కార్తీకాచార్యులు, గణేష్ శర్మల వేదమంత్రాలతో కళ్యాణం కన్నులపండువగా జరిగింది.

సీతా రాముల ఎదుర్కోలుతో ప్రారంభమై కళశ స్థాపన, కంకణాధారణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కళ్యాణం కడురమణీయంగా సాగింది.

అనంతరం పానకం వడపప్పు తో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బ్రహ్మానంద రావు ఒకులాదేవి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, రేఖాజ్యోతి, పండరి నవ్యాత్రేష్, హరికృష్ణ, సాహితి, ఆర్నేపల్లి రామకృష్ణ పద్మావతి, నిట్టల సుబ్రహ్మణ్య స్వామి, సూర్యనారాయణ, శంకర్రావు భారతి, రంజిత్ కుమార్ సింధూజ తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టెన్త్ రిజల్ట్ రాకముందే వచ్చినట్టుగా బోర్డులు..!

## సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు చిలుపూరి రాము.

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

జమ్మికుంట మండల విద్యాధికారి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ నిబంధనలను గాలికి వదిలేసి కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారని సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రాము ఒక ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఓ ప్రవేట్ విద్యా సంస్థ యజమాన్యం ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే రంగురంగుల హోర్డింగుల తో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాకముందే గత సంవత్సరం వచ్చిన రిజల్ట్ ను ఫ్లెక్సీల రూపంలో ప్రచారం చేస్తూ విద్యార్థులను ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఓ ప్రవేట్ విద్యా సంస్థ యజమాన్యానికి స్థానిక విద్యాధికారి అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎంఈఓ అండదండలతో స్కూల్ యాజమాన్యం మమ్ములను అడిగేవారే లేరు మా ఇష్టం వచ్చినట్టు చేస్తాం అంటూ తమ ప్రచారాన్ని ఇక్కడ మొదలుపెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణలో ఎక్కడ లేని విధంగా ఈ హైస్కూల్ నుండి పదవ తరగతి ఫలితాలలో మా విద్యార్థులు 10/10 గ్రేడ్ నలుగురు విద్యార్థులకు వచ్చాయని పెద్ద పెద్ద హోర్డింగులు పెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్లే స్కూల్ లీడ్ స్కూల్ ఐఐటి పేర్లతో ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్నారని. మాకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని అయినా అన్నారు. వెంటనే ఉన్నంత అధికారులు డి. ఈ.ఓ జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే న్యూ మిలీనియం విద్యా సంస్థల గుర్తింపు రద్దుచేసి, హోర్డింగులు తీసివేసి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ముందు అన్ని విషయాలు ఆలోచించి మీ పిల్లల భవిష్యత్తు కొరకు మంచి పాఠశాలను ఎంచుకోవాలని ఆయన తెలిపారు.



## రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

తెలంగాణ ప్రజలకు బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ట్విట్టర్ ఖాతాలో ఇలా రాసుకొచ్చారు. యుగయుగాలకు తరగని వ్యక్తిత్వం, ఈ జాన పరిపాలనకు ఆదర్శం మన శ్రీరామచంద్రమూర్తి జీవితం. జయ జానకి నాయకుడి కల్యాణ వైభోగం సందర్భంగా రామభక్తులకు, రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు అని తన ట్వీట్ లో రాసుకొచ్చారు.



## సీతారాముల అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలి

### కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్

### శ్రీ వైకుంఠపురం కాలనీలో ఘనంగా రాములోరి కళ్యాణం

### కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

ఆ ఆదర్శ మూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్,అన్నారు.శ్రీ వైకుంఠపురం కాలనీలోని ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అదేవిధంగా కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాలనీవాసులు,మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., శ్రీరాముని కాలనీ మరియు ప్రజలందరి పైన ఆశీస్సులు ఉండాలని అని అన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు మనందరికీ ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు,భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, చందు, సుధాకర్ రెడ్డి, గణేష్, మధు, సురేంద్ర కుమార్, రాజు, శ్రీనివాస్, మురళీధర్, కృష్ణారావు, మునీందర్, ఆనంద్, రమేష్ పంతులు,శ్రీనివాస్ గౌడ్,రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు



## రాముని పాలనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్దాం : మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 17

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

ముందుగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు తన నివాసంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. అనంతరం తలంబ్రాల బియ్యం నెత్తిన ఎత్తుకొని, శ్రీరామ నామ మంత్ర జపం మధ్య భక్తులతో కలిసి శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు. అశేషంగా తరలివచ్చిన భక్తుల మధ్య అర్చకులు శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కళ్యాణంలో మొదటగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ ధారణ, మధుపర్కం, జీలకర్ర బెల్లం, సుముహూర్తం, మాంగల్య పూజ, ధారణ, తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణ మొదలగు వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపించారు.

**అనంతరం మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

సీతారాముల ఆశీస్సులతో యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం, మంథని నియోజక వర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో ఉండాలని, ఎలాంటి కష్టాలు రాకుండా స్వామివారి అనుగ్రహం మనపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

ప్రతినిత్యం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో నిత్య పూజలు, భజనలు చేస్తూ నిరంతరం ప్రజలు బాగుండాలని కోరుకుంటున్న పండితులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

రాముడు ధర్మాన్ని నమ్ముకుని ఆ కాలంలో తన రాజ్య పాలన చేశాడు.

ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు సృష్టించిన, ధర్మాన్ని నమ్ముకుని రాముడు



ముందుకు నడిచాడని అన్నారు.

రాములవారిని ఆదర్శంగా తీసుకొని మనం కూడా ముందుకు వెళ్దామని సూచించారు.

రాబోయే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, రైతుల కష్టాలను తొలగించే విధంగా ఒక యాగం చేపట్టాలని పురోహితులను కోరారు.

ఈ కళ్యాణం కొరకు తమ వంతుగా ముందుకు వచ్చిన వారందరికీ శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.ఎలాంటి కష్టం వచ్చినా భరించే శక్తిని అందరికీ ఆ రాముడు ఇవ్వాలని అన్నారు.ధన్వాడలో మీ అందరి సమక్షంలో రాముల వారి కళ్యాణం చేయాలని మా అమ్మ సంకల్పం.మా కుటుంబ సభ్యుల తరఫున మీ అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు భక్తులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా “ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా పత్తి కుమార్”

-ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగర గారి ప్రీతంకి ఆదేశానుసారం

-ఉత్తర్వులు జారీ చేసిన

-కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

-వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య

వరంగల్, ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాములలోని బాలాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ పార్టీ కార్యకలాపాలలో చురుకైన వ్యక్తిగా ఉంటూ.. పార్టీకి సంబంధించిన ప్రతీ సమావేశానికి హాజరవుతూ.. కేవలం వర్ధన్నపేట నియోజకవర్గమే గాక, వరంగల్ జిల్లాలోని నగరాలు, గ్రామాల నాయకులతో కార్యకర్తలతో అనేక సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పత్తి కుమార్ ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగర గారి ప్రీతంకి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్ ను నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అనంతరం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పత్తి కుమార్ కు నియామకపు పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు



ను కలిసి ఆశీర్వచనం తీసుకున్న పత్తి కుమార్ అనంతరం మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్క నాయకుడిని కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నటికైనా గుర్తింపునిస్తుందని అన్నారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర గారి ప్రీతంకి జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పదవి రావడానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు మిత్రులందరికీ పత్తి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ మెజారిటీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం



### ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి. భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పడం అలాగే ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించినందున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.ఆదేశం మేరకు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఆ పార్టీ విజయం కోసం ఉద్యమకారుల ఫోరం.పనిచేస్తుందని ఆయన అన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారన్నారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం.నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య. వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు గణేష్ బొడిగె సుదర్శన్ నోముల శంకర్.శ్రీనివాసచారి లింగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గత ప్రభుత్వాల వల్లనే డంపింగ్ యార్డ్ సమస్య

డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం కృషి.

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వెల్లడి.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించడానికి శాశ్వతంగా ప్రాణాలిక సిద్ధం చేస్తున్నామని, అందుకోసం కావాల్సిన యంత్రాలను తెప్పిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో డంపింగ్ యాడ్ సమస్యపై ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్య గత ప్రభుత్వాల నిర్లక్ష్యం,చేతగాని తనం వల్లనే ఏర్పడిందని మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను వేస్టేజ్ ని విడదీయడానికి ప్రత్యేకంగా మిషన్ తెప్పిస్తున్నామని అన్నారు.ఈ మిషన్ల ద్వారా వేస్టేజ్ని వేరు చేయడానికి మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా వారానికి 15 రోజులకు ఒకసారి ప్రత్యేకంగా చెత్తాచెదారాన్ని తొలగించి వేరుచేసేలా యంత్రాలను ఉపయోగించడానికి రాంచి అనే సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ విధానం ద్వారా ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.చెత్తాచెదారం సాధించడంతోపాటు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం



చేస్తున్నామని అన్నారు. అందరూ సమన్వయంతో కలిసి మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేద్దామని కోరారు.

## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం బొడ్రాయి వద్ద ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

భారీ సంఖ్యలో కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న భక్తులు

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ,చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ,ఆలయ ధర్మకర్తలు సోమ సత్తిరెడ్డి, కక్కెర్ల శ్రీనివాస్, దేవన బోయిన వీరస్వామి, కొలక నూరి యాక లక్ష్మి శంకర్, ఆలయ అర్చకులు భవిశాస్త్రి, గడ్డం సూరయ్య , అర్చకులు బాలసుబ్రమణ్యం, బూరుగుపల్లి రజిని శాస్త్రి, బూరుగుపల్లి అఖిల్ శాస్త్రి, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, రావుల హరీష్ రెడ్డి, మూసిన శ్రీనివాస్ ,కక్కెర్ల నాగయ్య, రాచకొండ రఘు, బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, దేవనబోయిన విరభద్రయ్య, రావుల మహిపల్ రెడ్డి, రావుల నర్సింహారెడ్డి, బైరు మల్లేష్, బలనే ప్రశాంత్, కొంకల సతీష్, రావుల తిరుపతిరెడ్డి, ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి రాజేష్, గంద్రకోటి దిలీప్, సూలం సారయ్య, గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు రామసేన యూత్ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాముని కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీరామ నవమి శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీరాముని కళ్యాణ మహోత్సవంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని దేవాలయ పూజారి ఎల్.వి.శర్మ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, పోనుగోటి విజయ రామారావు, నల్ల యాదయ్య, పిట్టల శ్రీనివాస్, పందుల రాములు గౌడ్, రాజేందర్ నాయక్, ప%శీ%తంగి లక్ష్మీపతి, నాగేష్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్ ని పరామర్శించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ మాతృ మూర్తి సోమవారం అనారోగ్య బారిన పడి హైద్రాబాద్ లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. హయత్ నగర్ లో వారి నివాసంలో మధు యాష్కీ గౌడ్ ని కోరుట్ల నియోజకవర్గ నాయకులు పరామర్శించి,వారి మాతృమూర్తి చిత్ర పటానికి పువ్వులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్బర్, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు సోగ్రాబీ, మైనారిటీ పట్టణ అద్యక్షులు రేజియొద్దీన్ ఫైశాల్, జాక్రియా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి వేడుకల్లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 – జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ వేణు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద లు ముఖ్య అతిథులుగా హాజరై సీతా సమేత శ్రీరామచంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తదుపరి లెనిన్ నగర్, చంద్రగిరి నగర్ హనుమాన్ దేవాలయం, వెంకట్రామిరెడ్డి నగర్, గాంధీనగర్, నందానగర్ లలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొని స్వామివారికి నవమి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ రక్ష... సర్వ జగద్రక్ష అని ఎప్పుడైతే వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండి రైతుతో పాటు ప్రజలంతా సంతోషంగా ఉంటారో నాడే రామరాజ్య స్థాపన జరిగినట్టన్నారు.

**శ్రీరామనవమి వేడుకలను ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.**

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, ఎత్తరి మారయ్య, పుప్పాల భాస్కర్, సిద్ధిక్,సుభాష్ పోలే శ్రీకాంత్, వెంకట్రాంరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సతీష్



గట్టోజి, బిఆర్ఎస్ యువజన నాయకులు జల్దా లక్ష్మీనాథ్, లెనిన్ నగర్ అధ్యక్షులు తారా సింగ్, నందానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జైహింద్, ఇబ్రహీం ఖాన్, నదీమ్ రాయ్, రమ్మీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుకాఎల్లమ్మ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసిన వరకాంతం జంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామంలో ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో.శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి 4వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసిన వరకాంతం జంగారెడ్డి. ఈ వార్షికోత్సవాలు 22/4/2024 సోమవారం నుండి 23/4/2024 మంగళవారం రోజు వరకు జరుపబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.22/4/2024 నాడు సోమవారం నాడు ఉదయం 9గంటలకు పుట్టకమ్ముట తరువాత ఊర బోనాలు ఉదయం 11గంటలకు లందకాడికిజోగుఎత్తడం,సాయంత్రం 4గంటలకు పుట్టబంగారంతెచ్చుట,సాయంత్రం 7గంటలకు గంగ స్నానం తేదీ 23/4/2024మంగళవారం నాడు తెల్లవారు జామున 5గంటల 30నిమిషాలకు శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారు జమదగ్ని మునిరాజుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడునని అన్నారు.ఉదయం 8గంటలకు అమ్మవారి బోనాల కార్యక్రమం ఉదయం 8గంటల30 నిమిషాలకుచంద్రపటం,సూర్యబోణం,ఉదయం 10గంటల 30నిమిషాలకు గావు పట్టి బలి కార్యక్రమం రాత్రి 9గంటలకు శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి భాగవతం కావున భక్తులెల్లరు విచ్చేసి కళ్యాణ కార్యక్రమాన్ని జయప్రదమొనర్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపా కటాక్ష విక్షలను పొందగలరని కోరారు.దేవాలయ కమిటీ చైర్మన్ పెద్దబొమ్మ కిష్టయ్య,మాజీ



సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్,బొమ్మ మైసయ్య,జంగంశ్రీనివాస్ రెడ్డి, కుంటీయాదయ్య,వడ్డేపల్లి శ్రీనివాస్,బొమ్మభిక్షపతి,ఊదరిరమేశ్,బొమ్మమల్లేశ్, ఛీమకండ్లశ్రీనివాస్,కుంటిగణేష్,వద్దేపల్లిపరమేష్,బొమ్మ సాలయ్య, పెద్దబొమ్మ యాదయ్య,ముదుగుల నర్సింహా,చీమర్లరాములు,బొమ్మమురళి, చీమకండ్ల లింగుస్వామి,బొమ్మనరసింహా వడ్డేపల్లి పెంటయ్య, బొమ్మనవీన్ తదితరులు పాల్గొన్నారు.

### కమనీయం కడురమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం.

# రాముల వారి కళ్యాణం లో పాల్గొన్న నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండల వ్యాప్తంగా

రాముల వారి కళ్యాణం ఘనంగా జరిగింది రామాజీపేట గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం నుండి శ్రీరాముని ఉత్సవ మూర్తిని ఊరేగింపు తీసుకువచ్చి,సీతమ్మను ఆలయ వద్ద నుండి మేళా తాళాలు నడుమ,భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ, హరి శంకర్ శర్మ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓడిబియ్యాన్ని సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండప వేదిక నిమిత్తం నీదురు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల అనంతరం కళ్యాణ వేదిక నిర్మాణం కోసం 20 లక్షలు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. అలాగే ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి



హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు,ప్రధాన కార్యదర్శి చల్ల రాజేందర్, ఉపాధ్యక్షులు బోయిని నరేందర్,కోల శంకర్, కోశాధికారి అయిండ్లెని గంగారెడ్డి, ఎంపీటీసీ ఆకుల మహేష్,మాజీ సర్పంచ్ వాసరి రవి,మాజి ఉప సర్పంచ్లు హరీష్ రావు, లింగారెడ్డి,స్థానిక నాయకులు రాంపతి రావు, సత్యం గౌడ్,మోహన్ రెడ్డి,సుధీర్ రెడ్డి, మల్లారెడ్డి,కిరణ్ కుమార్, ఏనుగంటి రవి,కృష్ణారెడ్డి, లింబయ్య,శ్రీనివాసరావు, లక్ష్మీపతి,రాములు, రాజేశ్వరరావు, భూమేష్ రమేష్,గంగారెడ్డి,తిరుపతి, గంగాధర్,రాజు, నందు, బి ఆర్ ఎస్, కాంగ్రెస్,బిజెపి పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం..





**సీతారాములకు వస్త్రాలు సమర్పించిన "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం**

**రాముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**

**వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి**

**వేడుకలో పాల్గొన్న ప్రముఖులు చైర్మన్ నరేందర్, బిజెపి నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు నేతృత్వంలో ఆలయ అభివృద్ధి కమిటీ కళ్యాణానికి సర్వం సిద్ధం చేయగా, మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయింది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వైభవోపేతమైన మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా వేడుక జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వామి వారికి వస్త్రాలను లాంఛనంగా సమర్పించారు. పూర్ణకుంభంతో ఎమ్మెల్యే శంకర్ కు స్వాగతం పలికారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, వై అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మహేశ్వరి దంపతులు, మండల జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందె బాబయ్య, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మహిళా నాయకురాలు నీలమ్మ, ఆకుల శ్రీశైలం, యాదవ చారి,

పాతూరి వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పలబట్ల బాలరాజ్, సాయి ఈశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ కార్యక్రమం పూర్తయింది.మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు పూజారులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు.అనంతరం ఆహ్వానితులను అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా భక్తులకు అన్న తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## రామాలయం, వెంకటేశ్వర ఆలయల లో సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం రామాలయలలో శ్రీరామనవమి పురస్కరించుకుని జరిగిన సీతాదేవి రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు%శీ% పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వార్డ్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ మ్యాకల నర్సయ్య సేనపతి రాజు నేమూరిభూమయ్య జక్కుల ప్రసాద్ ఎంబేరి సత్యనారాయణ అయిండ్ల గణేష్ ఉన్నారు ఈ సందర్భముగా ఆలయ కమిటీ సభ్యులు జువ్వాడి కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు.

## టీచర్స్ కాలని హనుమాన్ దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కల్యాణోత్సవం



**శ్రీరామనవమి కళ్యాణ వేడుకల్లో హాజరైన**

**ఎమ్మెల్యే శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**శ్రీరాముడి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి , కాలనీవాసులు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

శ్రీ రామనవమి పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మధ్య ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తి భావాలతో పూజ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. శ్రీరాముడి దయవల్ల ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా దేవాలయంకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి , మోహన్ రెడ్డి, జైరాం రెడ్డి, మనోహర్ రెడ్డి , కృష్ణారెడ్డి , మల్లేష్ మేస్త్రి , రాజు , చెంది తిరుపతి రెడ్డి , రమేష్ , రామ్ దాస్ ల్యాబ్ , కొంకల చెన్నయ్య , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గాజులరామారంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శ్రీనివాస్ గౌడ్ కోరుకున్నామన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అముర ఇంద్రసేన గుప్తా, ఇంద్రసేనారెడ్డి, పెంటారెడ్డి, రాజిరెడ్డి, కూన రఘుగౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలు


ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇన్చార్జి/ఏప్రిల్ 17:-

చిన్నంబావి మండలంలోనీ పెద్ద దగడ గ్రామంలో శ్రీరామ నవమి ( శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం )సందర్భంగా జూపల్లి అరుణ్ సహకారంతో మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో మండల స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు ఈ రైతు సంబరాలను గ్రామ ప్రజలు భక్తులు చూసి ఆనందించారు బండలాగుడు పోటీలో మొత్తం 10 జతల వృషరాజులు పాల్గొనగా ఇందులో మొదటి బహుమతి



శ్రీహరి 25వేల రూపాయలు రెండో బహుమతి మాల వెంకటేష్ 20వేల రూపాయలు మూడవ బహుమతి చనమోని గంగ 15వేల రూపాయలు నాలుగో బహుమతి ఎద్దుల బిచ్చన్న పదివేల రూపాయలు గెలుపొందారు ఈ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఉడతల భాస్కర్ బొల్లు నరసింహ శ్రీహరి చంద్రశేఖర్ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీరామనవమి వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్,21వ డివిజన్ సాయి నగర్ లలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కుత్బుల్లాపూర్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి , ఎన్ ఎమ్ సీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిర, 21వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా.. "రాములోరి కళ్యాణం"



కోహెడ ఏప్రిల్.17 (ప్రజా గొంతుక):-

శ్రీరామ నవమి సందర్భంగా తెల్లవారుజామున నుంచే దేవాలయాలు కిటకిటలాడుతున్నాయి. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోనీ, హనుమాన్ దేవాలయంలో.. బుదవారం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానీ అంగరంగా వైభవంగా నిర్వహించారు. అలాగే భక్తజనకోటికి స్వామివారి ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు భక్తులకు అందించి, పలువురి దాతల సహాయంతో భోజన సదుపాయం ఏర్పాట్లు చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు సంధ్య దంపతులు శ్రీసీతారాముల వారికి తలంబ్రాలను సమర్పించడం జరిగినది.శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలరాముడికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.సీతారాముల కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్లమురళి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తులశ్రీశైలంగౌడ్,దేవాలయ కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న కేశంపేట్ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

**కేశంపేట మండల పరిధిలోని పుట్టొనిగూడ, పాపిరెడ్డిగూడ,లేమామిడి, నాగుర్లగూడ తండా గ్రామాల్లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.**


# అంగరంగ వైభవంగా శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం



పట్టు వస్త్రాలు సమర్పించిన ఎండి మసూద్



లక్ష్మాపూర్ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నూకల బాల్రెడ్డి



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు ఎద్దు హరీష్ దంపతులు

పట్టు వస్త్రాలు సమర్పించిన ముస్లిం మైనార్టీ నాయకుడు

పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో పలు గ్రామాల్లో హనుమాన్ టెంపుల్స్, శ్రీరాములవారి దేవాలయాల వద్ద అంగరంగ వైభవంగా సీత రాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి. అలింపూర్ గ్రామంలో సీతారాములకు పట్టు వస్త్రాలను ముస్లిం మైనార్టీ నాయకులు, ఎంపీటీసీ ఎండి మసూద్ అందించి ముస్లిం, హిందూ భాయ్ భాయ్ అనే విధంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు . లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ఎద్దుగూడెంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎద్దు హరీష్ శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలో ఉన్న ప్రజలకు శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని ముక్కులు తీర్చుకున్నారు.





# కన్నుల పండుగగా రాములోడి కళ్యాణం

-ముఖ్య అతిథిగా పాల్గొన్న మందమర్రి జనరల్ మేనేజర్ మనోహర్ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్

రామకృష్ణపూర్ పట్టణంలో కోదండ రామాలయంలో బుధవారం శ్రీరామనవమి. సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సంబరాలు అంబరాన్ని మిన్నంటుకున్నాయి.

సీతా సమేత శ్రీరామ చంద్రమూర్తి కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేకంగా అయోధ్య నుండి తలంబ్రాలు,భద్రాచలం నుండి ముత్యాల తలంబ్రాలు,అలాగే మహిళల చేత వడ్లను గోటితో వలిచి తయారు చేసిన తలంబ్రాల తో ప్రత్యేక పూజరులైన గౌరవనీయులు గట్టు నరహరి శర్మ మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఫణిభట్ల అంబా ప్రసాద్,చక్రవర్తి,ప్రభాకర్ శర్మ,శరత్ శర్మ గార్లచే అత్యంత వైభవంగా అశేష భక్త జన సాంద్రత మధ్య నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూజలో పాల్గొన్న మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఆలయ గౌరవ అధ్యక్షులు మనోహర్ .కుటుంబ సమేతంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు

ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ టిఆర్ఎస్.ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.వివిధ పార్టీల రాజకీయ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# కాంగ్రెస్ అసమ్మతి వల్లనే కాంగ్రెస్ పార్టీని వీడుతున్న శరత్ కుమార్ రెడ్డి


-ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)
పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధిలోని ,మోత్కూరు గ్రామంలో, శరత్ కుమార్ రెడ్డి నివాసంలో బుధవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ, ఎంపీ ఎన్నికల్లో పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే 50 వేలు మెజారిటీ తెస్తే నేను ముక్కు భూమికీ రాస్త
పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు, సవాల్ విసిరినలికేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, శరత్ కుమార్ రెడ్డిలి సవాల్
కాంగ్రెస్ పార్టీకి లికేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి రాజీనామా,రేపు పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల మెజారిటీ వస్తది అంటున్న రామ్మోహన్ రెడ్డి 50 వేల మెజారిటీ వస్తె గనక నేను మా గ్రామంలో గల బోనమ్మ గుడి దగ్గర ముక్కు భూమికి రాస్తా ఒక వేళ ఆ మెజారిటీ రాని పక్షాన నువ్వు మా గుడి దగ్గర ముక్కు భూమికీ రాస్తావా అని పరిగి ఎమ్మెల్యేకు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ సవాల్ విసిరాడు.గత ఎన్నికల్లో రామ్మోహన్ రెడ్డి ప్రాదేయ పడితేనే కాంగ్రెస్ లో చేరాను,కానీ మాట తప్పడం జరిగిందన్నారు.ఎన్నో మాయ మాటలు చెప్పి ఎన్నో పదవులు చూపిస్తా అని కూడా అన్నారు.ఇపుడు అడిగితే ఎలాంటి పదవులు లేవు అని అన్నారు.కానీ అదే తాండూరు లో ఉన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మీ కన్న తర్వాత పార్టీ లోకి వచ్చిన వ్యక్తి ఎన్నో పదవులను తెచ్చుకోవడం జరిగిందన్నారు. అలానే గ్రామ పంచాయితీ పదువులు కూడా లేవన్నారు. రామ్మోహన్ రెడ్డి నాకు మాట ఇచ్చి తప్పడం వల్లనే నేను కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేస్తున్నాని,రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గాలిలో గెలిచానని అంటున్నారు కానీ బిఆర్ఎస్ పార్టీ మీద వ్యతిరేకత వల్లే నువ్వు గెలిచావ్ అని అన్నారు.రామ్మోహన్ రెడ్డి మీద అసంతృప్తితో నేను పార్టీనీ వీడుతున్న అనీ అన్నారు.
కానీ నా దేశం కోసం దేశ భవిష్యత్ కోసం పని చేసే పార్టీకీ పని చేస్తా,అప్పటి వరకు ఏ పార్టీలో చేరననీ,సేవ కార్యక్రమాలు కొనసాగిస్తానని,గత 8 సంవత్సరాలు చేసిన విధంగానే చేస్తానని అన్నారు. నేను ఏ పార్టీ లో చేరడం ఇష్టం లేదు,ప్రజల సమస్యల కోసమే పార్టీ,ఎందుకు అంటే కూడా ఏ ప్రభుత్వ ఆఫీసు లోకి రానివ్వరు కానీ పార్టీలోనే ఉంటేనే గౌరవం ఉంటుందని అన్నారు,కేవలం ప్రజా సేవకే పార్టీ కానీ నాకు ఎలాంటి పదవులు ఆశలు లేవనీ కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
వారితో పాటు ఈ కార్యక్రమంలో ,దోమ మండల బిసి సంఘం అధ్యక్షులు మేకల గోవర్దన్, బొంపల్లి వెంకట్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా అమ్మ పల్లి రామయ్య కళ్యాణ మహొత్సవం





కళ్యాణం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం.ప్రసాద్ కుమార్
బిజెపి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ రంజిత్ రెడ్డి
అమ్మ పల్లి దేవస్థాన ప్రాంగణంలో లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
నిర్వహించిన లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఎండి రామ్ రాజ్

రాజేంద్ర నగర్ :ఏప్రిల్ 17ట(ప్రజా గొంతుక)

శ్రీరామ నవమి సందర్భంగా నర్కోఢ అమ్మ పల్లి లో శ్రీ సీతారా ముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మపల్లి దేవాలయం లో ఈ వేడుక నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల నడుమ అభిజిత్ లగ్నంలో కల్యాణ క్రతువును వేదపం డితులు పూర్తిచేశారు.

అమ్మపల్లి దేవాలయం పర్సరాలలో శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు శంషాబాద్ పరిసరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.కాగా, తిరుకల్యాణ బ్రహ్మో త్సవాల సందర్భంగా బుధ వారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు.తర్వాత కల్యాణ మూర్తు లను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య దేవాలయం లోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు సింహాసనంపై సీతారామ చంద్ర స్వాములను ఆసీను లను చేశారు.తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపత్తర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంక ల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు.

మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు.

కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ రంజిత్ రెడ్డి, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీతారాముని కళ్యాణం లో పాల్గొని సీతారాముని దర్శనము చేసుకొని, శ్రీరాముని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలు అమలు చేసిన సందర్భంగా, రాముని ఆశీస్సులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ప్రజల పైన ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని, శ్రీరాముని కోరుకోవడం జరిగిందని. ఈ సందర్భంగా తెలియజేశారు.రాజకీయ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మపల్లి దేవస్థాన ప్రాంగణంలో లీమ్స్ హాస్పిటల్ వారు డాక్టర్ ఎండి రామ్ రాజ్ ఆధ్వర్యంలో ఇక వైద్య శిబిరం నిర్వహించడం పరిసర ప్రాంతాలలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం చేయుచున్నారు. ఈరోజు అమ్మపల్లి దేవస్థాన ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం కు వచ్చిన భక్తులకు ప్రజలకు ఉచిత వైద్యం చేసి లిమ్స్ హాస్పిటల్ యజమాన్యం ప్రజల, కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్యాణం లో పాల్గొన్న లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఎండి రామ్ రాజ్ శ్రీరాముని ఆశీస్సులు తీసుకోవడం జరిగినది.బిజెపి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా కళ్యాణముత్సవంలో పాల్గొన్నారు .అనంతరం అక్కడికి వచ్చిన భక్తులను కార్యకర్తలను అభివాదం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ ,బుక్క వేణుగోపాల్, రాజేందర్ కంటెస్టింగ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ ,నాన్న వాళ్ళ కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్, కిషోర్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు శీను, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎస్ రవి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద కుటుంబాలకు కరెంట్ సర్వీస్ వైర్లు వితరణ.



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.టిపిసిసి ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు చర్ల రోడ్ లో ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 11 నిరుపేద కుటుంబాలకు కరెంటు సర్వీస్ వైర్లు కాలిపోవడం జరిగింది సంఘటన స్థలానికి వెళ్ళి బాధితులను పరామర్శించి 11 కుటుంబాలకు పదివేల రూపాయలు విలువగల కరెంట్ సర్వీస్ వైర్లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్ రావు,మైనార్టీ నాయకులు అలీం,సాంబశివరావు,వరుణ్,ఏసు, అరుణ్,రమేష్ ,శ్రీకాంత్ మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత,జయ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లపురంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలుమహా అన్నదాన కార్యక్రమం





గంగారం ఏప్రిల్ 17 ( ప్రజా గొంతుక )

గంగారం మండలం పెద్దఏల్లపురం గ్రామంలో శ్రీ హనుమాన్ టెంపుల్ లో శ్రీ సీతారామ కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా దివ్య కరకరములచే హైందవ సాంప్రదాయ పద్ధతిలో కనుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి చలువ పందిళ్ళు ముత్యాల తలంబ్రాలు సన్నాయి మేళాలు దివ్య మంగళ హారతులు కర్పూర హారతులు

వరుడు రామయ్య తండ్రి

వధువు సీతమ్మ తల్లి వారి వివాహము ను చుట్టూ నలు మూలాల గ్రామాల నుండి భక్తులు పోటెత్తారు శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం భక్తులు కనులారాగాంచిరి తీర్థ ప్రసాదములు పానకం స్వీకరించి మహా అన్నదానంలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారం మండల వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తరుణ్ కి సన్మానం



నిరుపేద కుటుంబంలో పుట్టి సివిల్స్ లో 231 ర్యాంకు సాధించిన మట్టిలో మాణిక్యం డి తరుణ్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, వికారాబాద్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, పూడూర్ మండల పరిధిలోని మంచన్పల్లి గ్రామంలో తరుణ్ స్వగృహంలో తరుణ్ కుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న విడుదలైన యూపీఎస్సీ పరీక్షల్లో జాతీయస్థాయిలో 231 ర్యాంకు సాధించిన తరుణ్ కు శుభాకాంక్షలు,మంచి సర్వీస్ చేసి వికారాబాద్ మరియు తెలంగాణ రాష్ట్రంకు మంచి పేరు తేవాలని, ఈ ప్రాంత,విద్యార్థులకు ,యూవతకు, ఆదర్శంగా నిలవాలని, మంచి సర్వీస్ చేసి ఈ ప్రాంత అభివృద్ధి కి పాటుపడాలని తెలియజేయడం జరిగింది ,అదే విధంగా వారి తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్, పూడూర్ మండల శాఖ అధ్యక్షుడు జహంగీర్, ప్రధాన కార్యదర్శి అంజిలయ్య, పరిగి మండల శాఖ ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఇబ్రహీం జైపాల్ రెడ్డి, సాయిలు,సతీష్, శ్రీశైలం, ప్రసాద్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న మహేష్ రెడ్డి

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి







ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గం పరిగి మండలంలోని మల్కాపూర్ రంగాపూర్ మాదారం గ్రామాలలో జరిగిన సీతారాముల కళ్యాణం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో, పరిగి మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, పరిగి ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాదారం సర్పంచ్ రాములు, ఈశ్వరప్ప, జాక్ రవికుమార్, మహేందర్, పాండు రాయల వెంకటయ్య, దుంపల వెంకటేష్, రఘు, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వలిగొండలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవం



కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 17 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే








## పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**

పరిగి నియోజకవర్గ, పరిగి, పట్టణ కేంద్రంలో, శ్రీరామనవమి సందర్భంగా పరిగి పట్టణంలోని దశ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఉమా రెడ్డి దంపతులు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఐఏఎస్ సాధించిన తరుణ్ ని సన్మానించిన పరిగి మాజీ ఎమ్మెల్యే



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ పూడూరు మండల పరిధిలోని మంచన్ పల్లి గ్రామానికి చెందిన తరుణ్ యూపీఎస్సీ పరీక్షల 231 ర్యాంక్ సాధించి ఐఏఎస్ కు ఎన్నిక కావడంతో చాలా సంతోషంగా ఉందని వారి గ్రామానికి వెళ్లి పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారిని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఏఎస్ సాధించి తరుణ్ పరిగి నియోజకవర్గానికి గొప్ప పేరు తెచ్చారని తరుణ్ నీ ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలు చేరేటట్లు యువత ఎదగాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు తరుణ్ గతంలో విజెఐటి కాలేజ్ లో ఇంజనీరింగ్ చదువుకొని తన లక్ష్యాన్ని చేకూరుచుకున్నరని వారు సూచించారు పేదరికం అందరికీ అడ్డు కాదని తరుణ్ నిరూపించారని తెలిపారు వారితో పాటు ఈ కార్యక్రమంలో, ఎంపీపీ మల్లేష్ మాజీ సర్పంచ్ వెంకటయ్య సీనియర్ నాయకుడు సత్యనారాయణ రాజు కృష్ణ బాబయ్య గ్రామస్తులు గ్రామ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సూర్య నాయక్ తండలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 17/04/24



శ్రీ రామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవం హన్మకొండ జిల్లా, శాయంపేట మండలం సూర్యనాయక్ తండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని సూర్య యూత్ అధ్యక్షుడు లింగు నాయక్ అన్నారు.హనుమాన్ గుడి ఆవరణలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహా అన్నదాన కర్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మా జి ఎంపిటిసి రెడ్డి నాయక్,అజ్మీరా దూదా,రఘు,బానోతు రాజు,మాలోతు భాష, సుధాకర్,సునీల్,వినోద్, సూర్యాయూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

**బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి**

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల గురుకుల పాఠశాలలో తరచూ ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం లేదని, ప్రభుత్వాధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని అన్నారు, మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు.

## శ్రీరామ నామమే పరమపదం - మోక్షధామం





ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ జిల్లా :

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో... శ్రీ రామ నవమి సందర్భంగా జనగామ జిల్లా డిసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి త్రైత శకం 46 తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ

శ్రీ రామ అనగా జీవుడుగా నాశనం అయ్యిపొయ్యి దేవునిగా మారిపోవటం అని అర్థం.

శ్రీరామ అని మూడక్షరాలు భక్తితో పలికితే పలికిన వానికి పాపాలు పోతాయని తెలిపారు.త్రేతా యుగం నుండి ప్రాచుర్యంలోనికి వచ్చిన శ్రీరామ నవమినీ పండుగగా ఆచరించటం వలన,రామ అను శబ్దం పలుకుట వలన,ఆధ్యాత్మికం అంటే ఏమిటో తెలియని వారికి కూడా ఎప్పుడైనా తెలుసుకొనుటకు అవకాశం రాగలదు.రామ అను పదం పవిత్రమైనదని తెలియగలదు.అందువలన శ్రీరామ నవమిని పండుగగా చేయువారందరు ఆ దినము కొత్త బట్టలు ధరించి,క్రొత్త తిండి తినడమే కాక క్రొత్త జ్ఞానం తెలుసుకొనుటకు ప్రయత్నం చేయాలని,ఈ దినము జ్ఞానం,యోగం గూర్చి ప్రవచనంగా చెప్పుకోవాలని లోపల ఆత్మ రాముణ్ణి తెలుసుకోవటానికి ప్రయత్నించాలి అని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరుల స్వామి వారు తెలియచేశారని చెప్పారు.ఈ కార్యక్రమం లో జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్,కావేటి శివకుమార్ సావిత్రి,శ్రీనివాస్, నాగరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఉదయం నుండే స్వామివారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకములు ,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు ఆంజనేయ స్వామి భక్తులు సంఖ్య మహేష్, సంకే పవన్ ,పబ్బా చంద్రశేఖర్, మనోజ్ స్వామి ,సంపత్ స్వామి నరసయ్య స్వామి , మోత్కూరు వెంకటేష్,మనోజ్ మనోహర్ చరణ్,సురేష్ ,అఖిల్, సౌమిత్ ,రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిపి కల్పన



పెద్దవంగర ఏప్రిల్ 17(ప్రజా గొంతుక )

పెద్దవంగర ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు ఎంపీపీ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎంపీటీసీలతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని,పాలకుర్తినియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వీటితోపాటు ఎంపీటీసీలు రవీందర్ నాయక్,ఈరెంటి అనురాధ శ్రీనివాస్,భానోత్ విజయ సోమన్న తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన కొమ్ముగూడెం పోడు రైతులు

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కొమ్ముగూడెం గ్రామం వాసులు పోడు భూముల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ప్రజా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేసి పోడు రైతులు తమ గోడును ఎమ్మెల్యే గారికి విన్నవించుకుంటూ.. మేము గత కొన్ని సంవత్సరాలుగా అనగా 2000 సం!! పూర్వం నుండి సాగు చేసుకుంటున్న భూములు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా!! వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోడు పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది, గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సర్వే చేస్తామని చెప్పి చేయకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, కష్టపడి సాగుచేసుకునే భూముల్లో ఫారెస్ట్ అధికారులు జమాయిలు మొక్కలు నాటడం కోసం ఘాతాలు తీసే ప్రయత్నం చేస్తుండగా అట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీ పాయంవెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ రామకృష్ణ,గొల్లపల్లి నరేష్ కుమార్,పోడు భూముల బాధితులు పూనెం కోటయ్య, సొందే రమేష్, సమ్మయ్య, మురికిపూడి నరసింహారావు,



మురికిపూడి పెంటయ్య, కురసం రాములు, సోడే జోగయ్య, ఎల్లబోయిన నాగరాజు, కట్టం రాము, ఉకే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణ..

### - స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు జిల్లాలోని శ్రీకృష్ణ హాస్పిటల్, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్ లలో మార్క్ డ్రిల్ నిర్వహించి, వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు.

ముఖ్యంగా హాస్పిటలలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరిస్తూ, హాస్పిటల్ గోడలపై గోడప్రతులను, స్టిక్కర్లను అంటించి పాంప్లెట్స్ పంచడం జరిగిందనీ తెలిపారు.

అనంతరం మరో హాస్పిటల్ కి వెళ్తున్న సమయంలో కొలనూరు గ్రామంలో అగ్ని ప్రమాద వార్త తెలుసుకొని హుటాహుటిన బయలుదేరి ప్రమాదాన్ని నివారించడం జరిగిందని, కర్రే లక్ష్మారెడ్డి కి చెందిన గడ్డివాము అగ్నిప్రమాదానికి గురైందని, దాదాపుగా 20 వేల రూపాయలు నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలిపారు.





ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో సిఐ కృష్ణ, లీడింగ్ ఫైర్ మాన్ పి.మనోహర్, ఆపరేటర్ డ్రైవర్ పి.చంద్రయ్య, ఫైర్ మాన్ లు కే.శ్రీనివాస్,పి.నరేందర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాల స్కీమ్ క్రింద

# నమోదు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేయాలి .....

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

2024-25 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 27 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

2024-25 విద్యా సంవత్సరమునకు కార్పోరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తిర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు

ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ (%ష్ట్రజూం:,ఙ/వశ్రీఖఅస్త్రుఅఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ%) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 27 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ ధృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తిర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తిర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల యొక్క ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి ఏప్రిల్ 29 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.

ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద మూడు వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## వెంకటేష్- బ్యులా కుమారుడిని ఆశీర్వదించిన పలువురు







ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీ లొ సాయి ప్రతాప్ నగర్, నందు పాస్టర్ వెంకటేష్- బ్యులా రెండవ కుమారుడు, జాన్సన్ సామ్యూల్ వెంట్రుకలుతీసే కార్యక్రమానికి ముఖ్య అతిగా, బేతని ప్రార్ధన మందిరము పాస్టర్,దుబ్బ డేవిడ్ రాజు హాజరై జాన్సన్ సామ్యూల్ కొరకు ప్రార్ధిచి ఆశీర్వదిసచారు. ఈ కార్యక్రమములో, పాస్టర్ జాన్ యోహాన్ పాస్టర్ లాజర్ బ్రదర్ లాజర్ ఆర్ట్స్ బ్రదర్ లాజర్ సెంటర్ మేస్త్రి నక్కల రామ్ రెడ్డి నిఖిల్ వినేష్ నక్కల లింగారెడ్డి స్నేహం కుమార్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి పట్టణంలో 21 వార్డులో కర్రెమ్మ గుడి దగ్గర లాభర్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా కేంద్ర పథకాలను లబ్ధి పొందిన. లబ్ధిదారులను ఇంటింటికి ప్రచారంలో అనంతరమే ఓబీసీ మోర్చ. రాష్ట్ర అధికార ప్రతినిధి. బి శ్రీశైలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను . వివరిస్తూ రాబోయే భారతదేశానికి నరేంద్ర మోడీ మార్గదర్శిని ఆయన అదేవిధంగా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ మరోసారి అధికారులకి వస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కొమ్ము సామెలు.. ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి. డి నారాయణ. ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రణధీర్. వనపర్తి పట్టణ కార్యదర్శి కడమంచి శివ. బీజేపీ కార్యకర్త చిన్న.రాయుడు తదితరులు పాల్గొన్నారు

## సీతా రాముల కళ్యాణంలో

**కుటుంబ సమేతంగా పాల్గొన్న ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



**ములుగు ఏప్రిల్ 17 :**

ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ రామాలయంలో శ్రీ రామనవమి సందర్భముగా జరిగిన సీతారాముల కళ్యాణంలో కుటుంబ సమేతంగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొని అంగరంగ వైభవంగా జగదభిరాముడి , సీతాదేవి కళ్యాణ మహొత్స వంలో పాల్గొని , శ్రీ రామనవమి సందర్భముగా శ్రీ సీతారాముల కళ్యాణం చూడటానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ లో తన వంతు సహాయం చేశారు. ఆ జగదభి రాములోరి కల్యాణ మహొత్సవం చూడటానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఎం పార్టీ నాయకుల ప్రచారం

పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాంగిర్ ని గెలిపించాలని లింగంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం పది సంవత్సరాలు ఉండి పేద ప్రజల పైన అనేకమైనటువంటి ధరలబారాలు మోపుతూ పెట్రోలు డీజిల్ గ్యాస్ అలాగే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజల నడ్డి విరిచిందని అటువంటి బీజేపీని మళ్లీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కోసం పోరాడే ఎండి జాంగిర్ సిపిఎం పార్టీ భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి అయిన జాంగిర్ ని ప్రజలు సుత్తె నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు తాడూరి వెంకటమ్మ, శాఖా కార్యదర్శి తాడెం రాములు, నాయకులు జంగా పోశయ్య, బలరాములు, పొన్నాల రాజవ్వ ,నరసింహులు, అమ్మరాజు రాములు ,జ్ఞానేశ్వర్ రుక్కమ్మ, గున్నమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రామ భక్తులకు అన్నం పెట్టి ఆకలితీర్చిన నృసింహ సేవా వాహిని





### -సేవా కార్యక్రమాలు చేస్తూ తరిస్తున్న డాక్టర్. కృష్ణ చైతన్య స్వామి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పుణ్యక్షేత్రంలో కొలువైయున్న గోగోవింద కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధిలో బుధవారం శ్రీ రామనవమి సందర్భంగా భద్రాచలానికి విచ్చేసిన భక్తులకు నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి రామ దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఏదో ఒక రూపేనా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, కల్పవృక్ష నరసింహుని యొక్క విశిష్టతను తెలియజేస్తూ భక్తులకు సేవ చేస్తూ తరిస్తున్నారు. రామకళ్యాణం తిలకించడానికి కాలినడకన వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నప్రసాదం అందించి అమ్మ ప్రేమను పంచింది నృసింహ సేవా వాహిని. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రామ కళ్యాణం కొరకు సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో గత మూడు రోజులుగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహారం అందించామని ఈ మూడు రోజులు సుమారు ముప్పై ఐదు వేల మందికి పైగా భక్తులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినదని అన్నారు. ఎంతో మంది నృసింహ సేవా వాహిని సభ్యులు వాలంటీర్లుగా సేవలందించడం జరిగినదని అనేక చోట్ల భక్తులసౌకర్యార్థం అన్నప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలందించడం జరిగినదని అన్నారు. నిజంగా దక్షిణ అయోధ్య గా పిలవబడే ఈ భద్రాచలంలో రామ సేవలో నృసింహ సేవా వాహిని సేవలందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,నృసింహ సేవా వాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభోపేతంగా అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు









### - పలు రామాలయాల్లో అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం
### - సర్వప్రాణహితం,లోక సంరక్షణ, లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం -మోహనకృష్ణ భార్గవ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా కేంద్రంలోని పలు రామాలయాలు,ఆంజనేయ స్వామి దేవాలయాల్లో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయాలు భక్తజనంతో రామనామ స్మరణతో మారుమ్రోగాయి. శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ,వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం,కంకణపూజ, యజ్ఞోపవీత పూజ,నూతన వస్త్ర సమర్పణ,వరపూజ,ప్రవర పఠన, మాంగల్య పూజ,శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ,తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మూలమూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం,ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ, ఎదుర్కోల్లు ఉత్సవం,మండప ప్రవేశం,గణపతి పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది. అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు. అనంతరం అన్ని మండపాల వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా ఆ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 17 : ములుగు జిల్లా, గోవిందరావు పేట మండలం , దుంపెల్లి గూడెం, కర్లపల్లి గ్రామల్లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ రామనవమి సందర్భముగా జరిగిన, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , పార్లమెంట్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంఛార్జి దనసరి సూర్య పాల్గొని కనుల పండుగగా జరిగిన ఆ జగదభి రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా, మండల, గ్రామ, యూత్ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి, రామభద్ర ఆలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవం





### -పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గుంపుల శ్రీ రామభద్ర ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు , ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ,, సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి , మాజీ ఎంపీపీ గోపాగని సర్రయ్య గౌడ్,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తిప్పారపు శారద సదయ్య, వినయ్, మాజీ ఎంపిటిసి రమేష్. అంబాల కొమురయ్య, గజేవెన సదయ్య,సాయిలు గౌడ్, బొంగొని శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం

ప్రజా గొంతుక ఓదెల :



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం మహోత్సవం వేద బ్రాహ్మణుల మధ్య రంగ రంగ వైభవంగా ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు ఆలయ ఈవో బి సదయ్య సమర్పించారు స్వామివారి కళ్యాణాన్ని కనులారా చూశారు అనంతరం స్వామివారికి అక్షింతలు వేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా ఓదెల గ్రామానికి చెందిన గోపతి మల్లయ్య అనే రైతు అన్నదాన కార్యక్రమం చేశారు అదేవిధంగా ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి బందోవస్తు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మరియు ధర్మకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీపీ బుద్ధ రామస్వామి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు తోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన అవుట్‌లెట్ ను హైదరాబాద్ లో ప్రారంభించిన ది స్లీప్ కంపెనీ



హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ కంఫర్ట్-టెక్ బ్రాండ్ ది స్లీప్ కంపెనీ, భారతదేశంలో తమ 75వ స్టోర్‌ను హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో వైభవంగా ప్రారంభించింది. ఈ నూతన స్టోర్ నగరంలో కంపెనీ 8వ అవుట్‌లెట్‌గా నిలిచింది, మంచి నాణ్యమైన నిద్ర పరిష్కారాల కోసం నగరవాసుల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను ఇవి తీర్చనున్నాయి. ఒకసారి ఈ అవుట్‌లెట్‌లోకి వినియోగదారులు అడుగుపెడితే, విస్తృతమైన రీతిలో ఉత్పత్తి శ్రేణిని వారు అన్వేషించవచ్చు.

%ఈసందర్భంగా ది స్లీప్ కంపెనీ సహ వ్యవస్థాపకురాలు ప్రియాంక సలోట్ మాట్లాడుతూ%ౌ% తమ 75వ స్టోర్ ప్రారంభోత్సవం తమకు ఒక ప్రతిష్టాత్మకమైన సందర్భమన్నారు. ఇది తమ నిరంతర ఆవిష్కరణల ప్రయాణాన్ని ప్రతిబింబించడమే కాకుండా భారతదేశం నిద్రిస్తున్న విధానాన్ని పునర్నిర్వచించాలనే తమ నిబద్ధతను సైతం ప్రతిబింబిస్తుందన్నారు. 2024 చివరి నాటికి దేశవ్యాప్తంగా 150కి పైగా స్టోర్‌లను ప్రారంభించాలని తాము ప్రణాళిక చేసామన్నారు.

తమ పరివర్తన నిద్ర పరిష్కారాలను దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లకు మరింత చేరువ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తమ ప్రత్యేకత ఏమిటంటే తమ స్టోర్‌లన్నీ కూడా కంపెనీ యాజమాన్య పరిధిలో, కంపెనీ-నిర్వహిస్తున్న (కోకో) స్టోర్లు అన్నారు. తద్వారా వినియోగదారులందరికీ స్థిరమైన బ్రాండ్ అనుభవాన్ని, సర్వీస్ ఎక్సలెన్స్‌ని నిర్ధారిస్తుందన్నారు. నిద్ర ప్రశాంత శక్తిని స్వీకరించడానికి, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాలను గడపడానికి వ్యక్తులను శక్తివంతం చేయాలనే తమ లక్ష్యం మారదన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్నికల మేనెజ్ మెంట్ కమిటీతో వీడియో కాన్ఫరెన్స్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) అనుకుంటోంది. ఎన్నికల్లో ప్రచారం, కూటమితో కలిసి జనంలోకి వెళ్లే అంశాలపై నేతలకు అగ్ర నాయకత్వం నిర్దేశించింది బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, ఎన్నికల మేనెజ్ మెంట్ కమిటీతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు సమయం దగ్గర పడిందని, మరింత కష్టపడాలని అరుణ్ సింగ్ కోరారు. ఏపీలో ఎన్డీఏ ప్రభావం ఉంది. కూటమి విజయం కోసం మరింత శ్రమించాలని సూచించారు.

ఎన్డీఏ నిర్వహించే సభలు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సహ ఇంఛార్జ్ సిద్దార్థ్ నాద్ సింగ్ స్పష్టం చేశారు. నామినేషన్ల దశలో అహర్నిశలు పని చేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పొత్తులో కేటాయించిన సీట్లు మొత్తం గెలుచుకునే విధంగా పనిచేయాలని తేల్చి చెప్పారు. 175 నియోజకవర్గాల్లో ఉన్న అభ్యర్థులు తమ పార్టీ క్యాండెట్లుగా భావించాలని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి అభిప్రాయ పడ్డారు. ఎన్డీఏ గెలుపు కోసం బీజేపీ పెద్దన్న పాత్ర పోషించిందనే విశ్వాసం కలిగించాలన్నారు.

## ఈ ఎన్నికల్లో బీజేపీ కొట్టుకుపోవడం ఖాయం: అఖిలేష్ యాదవ్



ఢిల్లీ : బీజేపీపై సమాజ్‌వాది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడుతూ%ౌ% బీజేపీ చేసిన ప్రతి హామీ ఉత్తిదే అన్నారు. ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు బీజేపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. పశ్చిమం నుంచి వీస్తున్న గాలి బీజేపీకి వ్యతిరేకంగా ఉందని అన్నారు. తొలి దశ ఎన్నికలు దేశగతిని మారుస్తాయని అన్నారు. రైతులు మోదీ ప్రభుత్వంపై తీవ్ర నిరాశలో ఉన్నారని తెలిపారు. దళితులు, మైనార్టీలు, బీసీలు, పేదలు అందరూ కలిసి ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ఖాయమన్నారు.

### కాంగ్రెస్ అధికారంలో ఉంటే

# మొబైల్ బిల్ రూ.5 వేలు వచ్చేది: ప్రధాని మోదీ



కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. త్రిపురలో బుధవారం మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మొబైల్ బిల్ రూ.5 వేలు వచ్చేదని వివరించారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు.

అగర్తలా: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ (%ూవీ వీశీఱ%) విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. త్రిపురలో బుధవారం మోదీ (%వీశీఱ%) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మొబైల్ బిల్ రూ.5 వేలు వచ్చేదని వివరించారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు.

టవర్స్ పనిచేసేవి కావు

గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జ్ చేసేదని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.

## అది జరక్కపోతే బీజేపీకి 180 సీట్లకు మించి రావు: ప్రియాంక



షహరాన్‌పూర్: లోక్‌సభ ఎన్నికల (%ూశీని ఝఎష్ట్ఝ జుశ్రీవషీఱశీఅం%) వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ (%జుఎవీం ఝఎజూవతీఱఅస్త్ర%) అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా (%ూౌతీఱఝఅఝ +ఝఅస్త్రఱ ఝఽతీఝ%) ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు.

"వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు? వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ఢంకా బజాయిస్తున్నారు? ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే వాళ్లకు (బీజేపీ) 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయి" అని ప్రియాంక గాంధీ అన్నారు.

కేంద్ర ఏజెన్సీల ద్వారా ఫోన్ల ట్యాపింగ్.. ఈసీకి డీఎంకే ఫిర్యాదు

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు...

ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, ఈరోజు రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. "ఆయన (ప్రధాని) నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారు" అని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు. షహరాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఏప్రిల్ 19న ఎన్నిక జరుగనుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఇమ్రాన్ మసూద్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాఘవ్ లఖన్‌పూర్ తిరిగి ఆ పార్టీ టిక్కెట్‌పై బరిలో ఉన్నారు.



# దక్షిణాది రాష్ట్రాలపై మోడీకి చిన్నచూపు : రేవంత్ రెడ్డి

కేరళలోని వయనాడ్ లో ఎన్నిప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%. అవినీతికి ప్రధాని నరేంద్ర మోదీ చాంపియన్ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలంటే ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని%ా% ఈవీఎంలపై విపక్షాలతోపాటు.. ప్రజలకు నమ్మకం పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా పోలింగ్ కు బ్యాలెట్ పేపర్లు ఉపయోగిస్తుంటే మనదేశంలో మాత్రం ఈవీఎంలను ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటు అడిగే కనీస హక్కు బీజేపీకి గానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గానీ లేదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. దక్షిణాదికి ఏమిచ్చారని ఓటు వేయాలని ప్రశ్నించారు. అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి బాగానే ఉన్నప్పటికీ.. అన్ని సీట్లు రాబోవని ధీమా వ్యక్తం చేశారు.

తన 10 సంవత్సరాల హయాంలో దేశాన్ని మోదీ భ్రష్టు పట్టించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలు కూడా భారత్‌లో అంతర్భాగమేనని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో మోదీ ఎందుకు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తోన్నారు?.. గుజరాత్‌కు కేటాయించిన బుల్లెట్ రైలును దక్షిణాదికి కూడా ఇస్తామని ఇప్పుడే ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారని నిలదీశారు.

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, హోం మంత్రి, రక్షణ మంత్రి.. వంటి కీలక పదవుల్లో దక్షిణాది వారిని ఎంపిక చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడో నిషేధించాయనీ పేర్కొన్నారు. వాయనాడ్‌లో పోటీలో ఉన్న ఎల్డీఎఫ్ అభ్యర్థికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎందుకు మద్దతు ఇవ్వట్లేదని నిలదీశారు. బీజేపీ అభ్యర్థి సురేంద్రన్‌కు అండగా నిలిచారని విమర్శించారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి ,డిండి:
డిండి మండలం చెరుకుపల్లి గ్రామ శివారులో బుధవారం 8 గంటల సమయంలో మహేంద్ర బొలెరో ట్రక్ టీఎస్ జీరో ఫైవ్ యూఏ 77 95 వాహనంలో అక్రమంగా 22 క్వింటాల పిడిఎఫ్ బియ్యం తరలిస్తుండగా చెరుకుపల్లి గ్రామ శివారులో పట్టుకోవడం జరిగిందని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు వివిధ వాహనాలలో డిండి చందంపేట నేరేడుగోమ్ము దేవరకొండ మల్లేపల్లి మండలాలలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తునారని సమాచారం మేరకు గత రెండు నెలల నుండి వివిధ వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగిందని తెలిపారు బుధవారం నల్ల చెల్లముల గ్రామానికి చెందిన ముత్యాలు కంబాలపల్లి పెద్ద మునిగల్ తదితర గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తుండగా చెరుకుపల్లి గ్రామం వద్ద పట్టుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఈ మధ్యకాలంలో దేవరకొండ కొండమల్లేపల్లి ప్రాంతాలలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగడంతో పై అధికారుల ఆదేశాల మేరకు అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలని అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎంత పెద్ద వారైనా సరే ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేసి మీ వాహనాలు బయటికి రాకుండా చేయడం జరుగుతుంది కావున బియ్యం కొనుగోలు చేసేటటువంటి మానేసి వేరే పని ఎంచుకోవాలని ఇటువంటి పని ఎవరు చేయడం మంచిది కాదని



ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఎన్నో డబ్బులు పెట్టి రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు అందించడం జరుగుతుంది కావున ప్రభుత్వ సొమ్మును ఎవరు దుర్వినియోగం చేసిన తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరికైనా మీ ప్రాంతాలలో దేవరకొండ డిండి చందంపేట నేరేడు గోమ్ము కొండమల్లేపల్లి ఐదు మండలాల పరిధిలో ప్రజలు మీ మీ గ్రామాల్లో రేషన్ సరుకులు తరలిస్తున్నారని డంపు చేశారని సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వగలరని తెలిపారు

# నేటి నుంచి నామినేషన్లు

**-రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ షురూ**
**- మే 13న రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్**
**-జూన్ 4న కౌంటింగ్**
**- మరింతగా పెరగనున్న పొలిటికల్ హీట్**

హైదరాబాద్:
రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల పర్వం నేటి నుంచి మొదలు కానుంది. గత నెలలో షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయగానే ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. పార్లమెంట్‌తో పాటు పలు అసెంబ్లీలకు దేశ వ్యాప్తంగా మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 19న మొదలైన ప్రక్రియ జూన్ 1న ముగియనుంది. నాలుగో దశలో భాగంగా రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరగనుంది. నామినేషన్లకు సంబంధించి రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం మినహా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఎంపీ అభ్యర్థులు కలెక్టర్ చాంబర్లో, ఎమ్మెల్యే అభ్యర్థులు ఆయా నియోజక వర్గాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు 144 సెక్షన్ విధించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారికేడ్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ఒక్కరి కదలికలను గమనించేందుకు ప్రతీ నామినేషన్‌ను వీడియో గ్రఫీ చేయనున్నారు.

పెరగనున్న పొలిటికల్ హీట్
గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలు కానుండటంతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ మరింత పెరిగే అవకాశం ఉంది. సూటిపోటి మాటలు ఘాటైన విమర్శల నేపథ్యంలో ఇప్పటికే ఉద్వేగ భరితమైన వాతావరణం నెలకొంది. నేతలు తమ పార్టీ మ్యానిఫెస్టోలను ఏ కరువు పెడుతూనే ఒకరిపై ఒకరు మాటల తూటాలను పేల్చుకుంటున్నారు.షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అభ్యర్థులు ఒకరిపైనొకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. కాగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మొత్తం 17 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ మాత్రం 15 స్థానాల్లో మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో నెలకొన్న పోటీ నేపథ్యంలో అక్కడ అభ్యర్థిత్వాలు ఓ కొలిక్కి రాలేదు. ఎప్పటిలాగే ఎంఐఎం హైదరాబాద్ స్థానం నుంచి ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) భువనగిరి స్థానం నుంచి బరిలో నిలిచింది. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రచారం నిర్వహిస్తూ తనదైన శైలిలో దూసుకుపోతోంది. డబ్బు, అధికారం, కులం, తదితర అంశాలు ప్రాతిపదికగా హోరాహోరీగా సాగుతున్న ప్రస్తుత ఎన్నికల సంగ్రామంలో ఓటర్లు ఎవరిని కనికరిస్తారో జూన్ 4న తేలనుంది.

ఎన్నికల షెడ్యూల్
నేటి నుంచి (గురువారం) నామినేషన్ల స్వీకరణ
ఈ నెల 25 నామినేషన్లకు చివరి రోజు
ఈ నెల 26 నామినేషన్ల పరిశీలన
ఈ నెల 29 ఉపసంహరణ గడువు



మే 13 పోలింగ్
జూన్ 4న ఫలితాల ప్రకటన